ఉచిత వైద్య శిబిరం

వేములవాడ, ఫిబ్రవరి 4: వేములవాడ పట్టణంలోని శ్రీ రక్షా మల్టీ స్పెషాలిటీ దవాఖానలో మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం మంగళవారం నిర్వహించినట్లు మెడికవర్ దవాఖాన ప్రతినిధి కిరణ్ తెలిపారు. శిబిరంలో వైద్యులు నామాల ప్రదీప్ దాదాపు 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా అందజేశారని తెలిపారు.

నాగారంలో పోలీస్ మీకోసం

కోనరావుపేట, ఫిబ్రవరి 4: మండలంలోని నాగారం గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి నిర్వహించగా, సీఐ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నిధులు మంజూరుపై హర్షం

రుద్రంగి, ఫిబ్రవరి 4 : మండలానికి రూ. 40 లక్షలు పీఆర్ఆర్ నిధులు మంజూరు కావడంతో మంగళవారం మార్కెట్ కమిటీ చెర్మన్ తిరుపతి, నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధిలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాయికసపట స్వప్న, W/o. బాలకిషన్, R/o. బద్ది పోచమ్మవీధి, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు కన్‌స్ట్రక్షన్ లోను నిమిత్తం రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్‌లో 2nd బైపాస్ రోడ్ నందు సర్వే నెం. 1371, ప్లాటు నెం.1, యొక్క భాగము 110 చ.గ.లలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తము INDUSIND BANK LTD, కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ రాయికసపట స్వప్న గారు ఇట్టి ప్లాటును 1) మహ్మద్ ఖాజాబీ, W/o. మహ్మద్ మౌలానా, R/o. విద్యానగర్, వేములవాడ, 2) మహ్మద్ పర్వేజ్, S/o. మౌలానా, R/o. సుభాష్‌నగర్, వేములవాడ గార్ల నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 9012/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 255/2009 గలది పోయినదని రాయికసపట స్వప్న గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై లేదా పై ప్రాపర్టీపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఇండసిండ్ బ్యాంక్ లి||, కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్
(TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ Pathipaka Nehancy D/o. Pathipaka Harish, Mother Name Pathipaka Ramya (Old Name) H.No. 8-4-9 Gandhinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed to **Pathipaka Himasutha** (New Name) **NTK-00000**

CHANGE OF NAME

★ I, BOGA KRSHNAHARI S/o. Boga Narsaiah R/o. H.No. 4-66, Kistampet, Raikal, Jagtial, T.S. I have changed my Name as **BOGA KRISHNAHARI** S/o. Narsaiah. **NTK-00000**

CHANGE OF NAME

★ Pathipaka Latha W/o. Pathipaka Srinivas (Old Name) H.No. 5-4-50, Pathipaka Street, Sircilla Town, Rajanna Sircilla Dist. My Name was changed to **PATHIPAKA VANI W/O. PATHIPAKA SRINIVAS** (New Name) **NTK-00000**

CHANGE OF NAME

★ I **REDDY SHIRISHA** W/o.REDDY VISHNU VARDHAN REDDY, HNO 10-3-493/A/10, FLAT NO 302, ROAD NO 5, MARVEL APARTMENT, VIVEKANANDA-PURI, TOWN&DIST KARIMNAGAR, TELANGANA 505001, CHANGED MY NAME AS **PITTALA SHIRISHA** W/o. **REDDY VISHNU VARDHAN REDDY** **NTK-00000**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వైద్యసేవలపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వం అందించే వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ప్రసవాలు ప్రభుత్వ దవాఖానలోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. రోగుల సంఖ్య, మందులపై ఆరా తీశారు. సిబ్బంది పని తీరు, రికార్డులను పరిశీలించారు. కార్మికవాడల్లోని పేదలకు మెరుగైన వైద్య సేవ లందించాలన్నారు. మందులు అన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌లో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలి

- **జిల్లా వైద్యాధికారి రజిత**

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 4 : ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి రజిత సూచించారు. మంగళవారం వేములవాడ మండలంలోని చీర్లవంచ, హన్మాజీపేట, వేములవాడ ఆరోగ్య ఉపకేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలపై చర్చించారు. క్యాన్సర్ డే సందర్భంగా మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆహారపు అలవాట్లపై జాగ్రత్త ఉంటే క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టవచ్చన్నారు. ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలు సాధించ కుంటే చర్యలు తప్పవన్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. చీర్లవంచ వైద్యాధికారి శరణ్య, హన్మాజీపేట వైద్యాధికారి దివ్యశ్రీ, సీహెచ్‌వో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి రజిత

స్థానిక ఎన్నికలపై అవగాహన

ముస్తాబాద్, ఫిబ్రవరి 4 : రానున్న స్థానిక ఎన్నికల అంశంపై రాజకీయ వివిధ పార్టీల నాయకులకు ఎంపీడీవో భీరయ్య అవగాహన కల్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భీరయ్య ఆధ్వర్యంలో మంగళవారం వివిధ పార్టీల నాయకులకు పంచాయతీ వార్డుల వారీగా ఎన్నికల అనుబంధ రెండో విడుత మ్యాపింగ్, అప్డేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా భారతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 4: జిల్లా పరిశ్రమల శాఖ ఏడీ భారతికి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆమె కలెక్టరేట్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆమెను పలువురు జిల్లా అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చందుర్తి,ఫిబ్రవరి 4: సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్థియ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.అభినయ, ఫార్మాసిస్ట్ సంధ్యారాణి, ఏఎన్ఎం దివ్య, ప్రధానోపాధ్యాయుడు ముఖేశ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, హరీష్మా, మాధవి పాల్గొన్నారు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్‌పై కేసు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 4: విదేశాలకు పంపిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ కృష్ణ మంగళవారం ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిహర కాలనీకి చెందిన పోడపత్ర ధర్మపురి సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాలకు చెందిన పడిగే శంకర్, రమేశ్, కాల్వ నవీన్‌ను నమ్మించి వారి వద్ద ఒక్కక్కొరి నుంచి రూ. 95 వేల చొప్పున తీసుకున్నట్లు తెలిపారు. కాగా, ఈ ముగ్గురిని కంపెనీ వీసా అని చెప్పి మల్దీవ్స్ దేశానికి పంపిచారు. తీరా అక్కడికి వెళ్లకా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పనులు చేయిస్తూ సరైన భోజనం పెట్టకపోవడంతో వారు అనారోగ్యానికి గురవ్వడంతో మోసం పోయినట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా వెల్లడించారు. బాధిత కుటుంబానికి చెందిన పడిగే రజిత ఫిర్యాదు మేరకు ధర్మపురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న ప్రొఫెసర్ రామ్మోహన్

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 4: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంను పురస్కరించుకొని హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం తంగల్లపల్లి మండల కేంద్రంలోని గిరిజన డిగ్రీ కళాశాలలోని అధ్యాపకులకు, విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల ప్రభుత్వ వైద్యశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బీ రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఆడవారిలో ఎక్కువగా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువుల్లో ఆహార పదార్థాలు తీసుకోవడం మానుకోవాలని కోరారు. ప్రముఖ సైకాలజిస్ట్ కే పున్నం చందర్ మాటాడుతూ దీర్ఘకాలిక మానసిక ఒత్తిడిలు కూడా క్యాన్సర్లకు కారణమవుతాయన్నారు. హెల్పింగ్ హార్ట్స్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల, కళాశాల ప్రిన్సిపాల్ గజ్జెల జయ, హెల్పింగ్ హార్ట్స్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీ జయ, వైస్ ప్రిన్సిపాల్ రెహనా, ప్రియాంక, వాణిశ్రీ, వనజ, శైలజ, శ్రీలక్ష్మి, మంజుల, సంధ్య పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 4 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వేములవాడ ఏరియా దవాఖాన వైద్యురాలు దీప్తి పాల్గొని, మాట్లాడారు. ఆహారపు అలవాట్లు క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణమన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో క్యాన్సర్ ప్రమాదకారంగా మారిందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా క్యాన్సర్స్ వ్యాప్తి చేందుతుందని, క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుమలత, జంతుశాస్త్ర అధ్యాపకురాలు లావణ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్వేలో పారదర్శకత లోపించింది

జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి

ముస్తాబాద్, జనవరి 4: ప్రభుత్వం కుల గణన పేరుతో బీసీలను అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని, తప్పులతడకగా కులగణన సర్వే నివేదిక ఉందని, రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు అన్యాయం చేసే కుట్రలో కులగణన ఒక అస్త్రంగా మార్చుతున్నారని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతనంగా చేసిన బీసీ కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని, బీసీ సంఘం నాయకులతో కలిసి నిరసన తెలిలిపారు. ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ, 2011 గణాంకాల ప్రకారం.. తెలంగాణ జనాభా 3.50 కోట్లు ఉండగా, 14 ఏళ్ల తర్వాత చేపట్టిన ఈ సర్వేలో 3.54 కోట్లుగా చూపించారన్నారు. కేవలం 4 లక్షలు జనాభా పెరిగినట్లు చూపించడం హాస్యాస్పదం. 2014లో కేసీఆర్ సర్కారు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 52 శాతం ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 46.25 శాతాన్ని తగ్గించి చూపించారని ఆరోపించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 శాతం కాపాడుకునే కుట్రలో భాగంగా ఈ సర్వే రిపోర్ట్ బయట పెట్టారని, 2014లో 7 శాతం లోపు ఉన్న ఓసి జనాభాను ఈనాడు 15.79 శాతానికి రేవంత్ రెడ్డి సర్కారు పెంచి చూపిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఈ సర్వేలో పొరపాటు చేశామని తమ తప్పును ఒప్పుకొని ఒక హై లెవెల్ కమిటీ వేసి బీసీలకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. బీసీ నాయకులు గీస భిక్షపతి, సుద్దాల దేవయ్య, సుద్దాల స్వామి, రాంప్రసాద్, పూస దేవరాజు, నర్సింలు, శ్రీనివాస్, నీరటి శంకర్, రాజేశ్, దరిపెల్లి శంకరయ్య పాల్గొన్నారు.

వేములవాడ, ఫిబ్రవరి 4 : సమగ్ర కుటుంబ కుల గణ సర్వే పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేదనీ, ప్రభుత్వం ఆధర బాధరగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ మంగళవారం అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా సంబంధిత అధికారులు నివాసాల వద్దకు వచ్చిన సమయంలో ఉద్యోగరిత్యా, వ్యాపార రిత్యా, వ్యావసాయచరిత్ర ఇతరత్రా కారణాలతో ఇండ్లలో యజమానులు లేకపోవడం, డోర్ లాక్ ఉండడం, కొంత మంది సమాచారాన్ని ఇచ్చుటకు నిరాకరించడంతో చాలా కుటుంబాల వివరాలను అధికారులు సేకరించలేకపోయారన్నారు.

ముస్తాబాద్ : నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

పంచాయతీ ఓటర్ల జాబితాపై అవగాహన

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 4 : పంచాయతీ ఓటర్ల జాబితాపై మండలంలోని పార్టీల నాయకులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శశికళ అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబందించిన ఓటర్ జాపితా పై అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. సూపరింటెండెంట్ శెట్టి శ్రీనివాస్, నాయకులు గన్నేరం నర్సయ్య, మధు, ఎల్లోజీ ఉన్నారు.

ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలుపండి

చందుర్తి : ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శించామన్నారు. ఓటర్ జాబితా సవరణకు అవకాశం ఉన్నందున రాజకీయ పక్షాలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చింతపంటి రామస్వామి, దుమ్మ అంజయ్య, పొంచెట్టి రాఖేశ్ పాల్గొన్నారు.

వేములవాడ, ఫిబ్రవరి 4 (బోయిన పల్లి): స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో జయశీల సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఓటర్ జాబితా ప్రచురణ పై సూచనలు సలహాలను ఆమె తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేములవాడ: మాట్లాడుతున్న ఎంపీడీవో చేసిన జయశీల

రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు తడగొండ గ్రామవాసి ఎంపిక

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

వేములవాడ, ఫిబ్రవరి 4(బోయిన పల్లి): రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన ఎండీ బఫత్ కాజాను మాజీ సర్పంచ్ రమేశ్, గ్రామస్తులు, సీనియర్ క్రీడాకారులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు.

ఎంపికైన ఎండీ బఫత్‌కాజా

వరిలో అగ్గి తెగులు నివారణ చర్యలు తీసుకోవాలి

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 4 : వరిలో ఎక్కువగా మొవ్వి పురుగు, అగ్గితెగులు, జింక్‌లోపం ఎక్కువగా ఉన్నాయనీ, రైతులు నివారణ చర్యలు చేపట్టాలని ఏవో సాయికృష్ణ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లి, చెక్కపల్లి రోడ్డులోని వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరిలో వస్తున్న మొవ్వి, అగ్గి తెగులు, జింక్‌లోపాల నివారణకు కార్టప్ క్లోరైడ్ 4జీ గుళికలు 5 కేసజీలు, క్లోరాంత్రనిలిప్రోలీన్4జీ 4 కేజీలు, క్లోరాంత్రనిలిప్రోలీన్ 120 ఎంఎల్ ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. వరి పోలంలో చవుడు ఉంటే, ఎదుగదల లోపిస్తే 19=19-19 కేజీ ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజుతో పాటు రైతులు పాల్గొన్నారు.

వరిపంటను పరిశీలిస్తున్న ఏవో సాయికృష్ణ

ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనార్దన్ రెడ్డి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 4: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్సీ) జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా తంగళ్లపల్లి మండలం నర్సింహుల పల్లెకు చెందిన బొంగరపు జనార్దన్‌రెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులో జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారని, జిల్లా అధ్యక్షుడు వడ్డీక అనిల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బలమైన లీగల్ ప్రొసీజర్‌తో ప్రొటోకాల్పిస్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఏర్పడిన ఎన్హెచ్ఆర్సిని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య , జిల్లా అధ్యక్షుడు అనిల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మట్టిని అక్రమంగా చదును చేస్తున్న వ్యక్తిపై కేసు

కోనరావుపేట, ఫిబ్రవరి 4 : మండలంలోని శివంగాశపల్లి గ్రామానికి చెందిన అముద రాజు కుమ్మరి గుట్ట ప్రాంతంలో వాల్టా చట్టానికి విరుద్ధంగా మట్టిని తీసి చదును చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. సర్వే నంబర్ 17లో కొంతకాలంగా మట్టిని తరలిస్తూ చదును చేస్తున్నాడని, ఎలాంటి అనుమతి లేకుండా చట్టానికి విరుద్ధంగా మట్టిని, చెట్లను తీయడంతో గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు ఫిర్యాదు మేరకు.. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి, చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధుల మంజూరు

వేములవాడ, ఫిబ్రవరి 4: నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం 10.37 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు మంగళవారం తెలిపాయి. వేములవాడ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ రహదారులు, మురుగు కాల్వల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో రూ.10 కోట్ల 37 లక్షల సీఆర్ఆర్ (ఎస్సీపీ) నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అభివృద్ధి నిధుల మంజూరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి, ఫిబ్రవరి 4 : రెడ్డి కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు దూది శ్రీనివా స్ రెడ్డి అన్నారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన రెడ్డి సం ఘం అధ్యక్షుడు పూడూరి జీవన్‌రెడ్డి, ప్ర శాంత్ రెడ్డి, రాంరెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి, నాగిరెడ్డి, తిరుమలరెడ్డి, రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, రఘురామరెడ్డి, బాల్ రెడ్డి, నారాయణరెడ్డి లచ్చిరెడ్డి, అజయ్ రెడ్డి మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డితో వివిధ గ్రామాల రెడ్డి సంఘ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌పై పోలీసులకు ఫిర్యాదు

వేములవాడ, ఫిబ్రవరి 4(బోయినపల్లి): రెడ్డి సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ ఎమ్మెల్సీ నవీన్‌పై బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మంగళవారం మండల రెడ్డి సంఘం నాయకులు తెలిపారు. రెడ్డిలపై అభ్యంతర వ్యాఖ్యలు చేస్తున్న ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు వారు తెలిపారు. మండల రెడ్డి సంఘం నాయకులు గోగురి అనంతరెడ్డి, గుడి రవీందర్ రెడ్డి, గుడి శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, పాశం నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

వీఆర్ఏల ముందస్తు అరెస్టు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 4 : 61 ఏండ్లు దాటిన వారి వారసులను క్రమబద్ధీకరించే జీవో నంబర్ 81, 85 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏల సంఘం నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇద్దరు వీఆర్ఏలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమైన వీఆర్ఏలను పోలీసులు అదుపులోకి తీసుకొని ఠాణాకు తరలించారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం.. తమను విధుల్లోకి తీసుకోవాలని వీఆర్ఏల వారసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో బొప్పాపూర్‌కు చెందిన వర్స శ్రీనివాస్, అల్లె బాలయ్య ఉన్నారు.

కాంట్రాక్టు కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

కలెక్టరేట్, ఫిబ్రవరి 4 : ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని.. ఏఐటీయూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. ఈ మేరకు మంగళవారం సిరిసిల్ల ఏఐటీయూసీ కార్మిక భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో కడారి రాములు మాట్లాడుతూ, వేములవాడ, సిరిసిల్ల మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్‌సీ ప్రకారం ఆగిపోయిన 5 నెలల ఏరియర్స్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని